# సీఎం కేసీఆర్ ప్రజల పక్షం

- తెలంగాణ ప్రజలను ఆదుకున్నది.. సాదుకున్నది ఆయనే
- నాడు ప్రభాకరన్న పోడు చేయిస్తే.. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిచ్చింది
- తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితం
- గిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలు అందించడమే లక్ష్యం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- ములుగు మండలంలో విస్తృత ప్రచారం



పోడు భూములకు పట్టాలు ఇచ్చినందుకు కృతజ్ఞతగా ప్రచారానికి వచ్చిన నాగజ్యోతికి ధన్యవాదాలు తెలుపుతున్న రాయినిగూడెం మహిళలు

ములుగురూరల్, నవంబర్ 5 : ఢిల్లీ పీఠాన్ని కదిలించి స్వరాష్ట్రాన్ని సాధించిన అనంతరం తెలంగాణ ప్రజలను ఆదుకున్నది, సాదుకున్నది సీఎం కేసీఆరే అని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం ములుగు మండలంలోని 17 గ్రామాల్లో రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగజ్యోతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంకన్నగూడెం, జగ్గన్నగూడెం, లాలాయిగూడెం, సర్వాపురం, రాయినిగూడెం, పెగడపల్లి, దుబ్బగూడెం, కొత్తూరు, పంచోత్కులపల్లి, కాసిందేవిపేట, రామయ్యపల్లి, కన్నాయిగూడెం, రాంనగర్‌తండా, బరిగలానిపల్లి, ఇంచర్ల, బంజరుపల్లి, జంగాలపల్లి గ్రామాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారంలో పాల్గొన్నారు. అంకన్నగూడెంలో బాలకుమారస్వామిని, రాయినిగూడెంలో గుట్టమీది ముసలయ్య దేవుళ్లను దర్శించుకున్నారు. సర్వాపురంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయా గ్రామాల్లో నాగజ్యోతి మాట్లాడుతూ నాడు తన తండ్రి బడే నాగేశ్వర్‌రావు అడవి బాట పట్టి పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేశారన్నారు. ప్రభాకరన్న పోడు భూములకు యజమానులను చేస్తే నేడు తండ్రి సమానులైన సీఎం కేసీఆర్ పోడు రైతులకు పట్టాలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఆటంకాలు కలిగించినా ఇచ్చిన మాట ప్రకారం పట్టాలు అందించారన్నారు. మరికొంత మంది గిరిజన రైతులకు పోడు పట్టాలు రావాల్సి ఉందని, వారందరికీ ఎన్నికల అనంతరం ఇవ్వనున్నట్లు చెప్పారు. గిరిజన రైతులతో పాటు గిరినేతులకు పోడు పట్టాలు, అసైండ్ భూములను సాగు చేసుకునే వారికి సైతం హక్కులు కల్పించే విధంగా మ్యానిఫెస్టోలో కేసీఆర్ పొందుపర్చారని గుర్తు చేశారు. ములుగు దవాఖానను అప్‌గ్రేడ్ చేసి టీ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సేవలను మెరుగుపర్చారన్నారు. గతంలో డెలివరీ కోసం వెళ్లాలంటే వరంగల్ ఎంజీఎంకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటి కష్టాలు లేవన్నారు. మల్లంపల్లి మండ లం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, మంగపేటలో ఆర్టీసీ బస్టాండ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ములుగు లో మెడికల్ కళాశాల, ప్రభుత్వ దవాఖాన మంజూరైందని తెలిపారు. మన పక్కనే ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతున్నదని, అక్కడి ప్రజలు నీళ్ల, కరెంట్, సంక్షేమానికి అరిగోస పడుతున్నారన్నారు. ఉద్యమం సమయంలో తెలంగాణను అవహేళన చేసిన నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి బుద్ధిచెప్పిన ఘనత రాయినిగూడేనికి ఉందన్నారు. నా తల్లిదండ్రులు బడే నాగేశ్వర్‌రావు అలియాస్ ప్రభాకరన్న, బడే పుష్పక్క అలియాస్ రాజేశ్వరి నక్సల్ ఉద్యమంలో ప్రజల కోసం సేవ చేసి అసువులు బాసారో అదే స్ఫూర్తితో ప్రజల సేవ చేసేందుకు రాజకీయంగా తాను ముందుకు వచ్చానన్నారు. తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమవుతానన్నారు. ప్రజల కోరిక మేరకు జగ్గన్నగూడెం -సర్వాపురం లోలెవల్ వంతెన వద్ద నూతన వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**కష్టమంటే ఏంటో నాగజ్యోతికి తెలుసు**

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు**

చిన్న తనం నుంచి ప్రజల కష్టాలు, గ్రామాల్లో నెలకొన్న ఇబ్బందులు, పేదరికం ఎలా ఉంటుందో తెలిసిన నాయకురాలు నాగజ్యోతి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. తల్లిదండ్రులు ప్రజల కోసం బుల్లెట్ మార్గాన్ని ఎంచుకుంటే ఆమె బ్యాలెట్ మార్గాన్ని ఎంచుకొని రాజకీయ ప్రవేశం చేశారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డ నాగజ్యోతిని సీఎం కేసీఆర్ జడ్పీ వైస్ చైర్మన్‌గా, చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించి ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపి ములుగు నియోజకవర్గ ప్రజల ముందు ఉంచారని తెలిపారు. ప్రజలు నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఎంపీటీసీ మాసిపెద్ది పుష్పమ్మ సత్యనారాయణరావు, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్, మాజీ ఎంపీపీ మస్రగాని వినయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు తక్కళ్లపల్లి రామారావు, అప్పాజి అయిలయ్య, ఆవుల ఐలయ్య, సర్పంచులు చింత శ్యామల, మాలోత్ రవీందర్, మస్రగాని అనిత, మోరె రాజయ్య, లత, ఎంపీటీసీలు పోరిక విజయ్‌రామ్‌నాయక్, పూజారి రమాదేవీ శ్రీనివాస్, నాయకులు వేములపల్లి భిక్షపతి, సకినాల శశికాంత్, ఆవుల లక్ష్మీనారాయణ, పాలెపు శ్రీనివాస్, వెల్పూరి సత్యనారాయణరావు, కాకి పురుషోత్తం, ఎండీ అంకూస్, బైకాని సాగర్, గజ్జి నగేశ్, అజార్, కోగిల మహేశ్, రాజాహుస్సేన్, మాసిపెద్ది దేవేందర్‌రావు, కాకులమర్రి ప్రదీప్‌రావు, భూక్యా మురళి పాల్గొన్నారు.



ముదిరాజ్ అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- నాగజ్యోతి గెలుపు పక్కా.. మెజార్టీనే తేలాల్సి ఉంది
- అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు
- బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి
- ములుగులో వెంకటాపూర్ మండల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

ములుగు, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ) : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతున్నదని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో వెంకటాపూర్ మండల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 20 ముదిరాజ్ కుటుంబాలు ఆ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగజ్యోతిని ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించినప్పటి నుంచి నేటి వరకు బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు భారీగా చేరారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఆదరించి కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. 60 ఏండ్లలో సాధ్యం కాని హామీలను ఇప్పుడు సీఎం కేసీఆర్ పథకాలను కాపీ కొట్టి అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసంచేయాలని చూస్తునారన్నారు. నాగజ్యోతి గెలుపు నియోజకవర్గంలో ఖాయమైందని, మెజార్టీ మాత్రమే తేలాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గై రుద్రమదేవి, వెంకటాపూర్ మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, ఎంపీపీ బుర్ర రజితా సమయ్యగౌడ్, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు వెంకన్న, సర్పంచులు స్వప్న, శ్రీధర్‌రావు, రామంజాపూర్ క్లస్టర్ ఇన్‌చార్జి కూరెళ్ల రామాచారి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు యాదగిరి, నాయకులు గండి కుమార్, భద్రయ్య, రాజు, మెట్టు సురేశ్, పొంతం రాజయ్య, అనిల్, రాజన్న పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే వారసత్వ ఉద్యోగాలు

**టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య**

కృష్ణకాలనీ, నవంబర్ 5 : బీఆర్ఎస్ పాలనలోనే సింగరేణి వ్యాప్తంగా 14వేల మందికి వారసత్వ ఉద్యోగాలు వచ్చినట్లు టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య తెలిపారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు ఎండీ కార్వర్ట్స్‌లో రాష్ట్ర యూత్ నాయకురాలు గండ్ర వైశాలిరెడ్డితో కలిసి ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో ఏరియాల్లో ఎక్కడా లేని విధంగా భూపాలపల్లిలో కార్మికులకు 994 డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించిన ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత సీఎం కేసీఆర్ సింగరేణి సంస్థలో కార్మికులు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో 32శాతం లాభాల వాటా, ఎక్స్‌టర్నల్ కింద రూ. 6వేలు అందజేశారన్నారు. అలాగే ఎస్టీలకు 665 బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు.

**మా మామయ్యను గెలిపించండి**

మా మామయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసినా అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర యూత్ నాయకురాలు గండ్ర వైశాలిరెడ్డి ఓటర్లను కోరారు. కాలనీలో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, టీబీజీకేఎస్ నాయకులు దేవరకొండ మధు, కొచ్చెర్ల రవి, భాసనపల్లి కుమారస్వామి, రత్నం అవినాశ్, వంశీ, మద్దెల మోహన్, నలిగేలి రవీందర్, వంశీ, సాంబయ్య, చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు బీబీచారి, బుర్ర రాజు, శ్రీరామ్ పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న గండ్ర వైశాలీరెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది

- పార్టీలో చేరాలంటూ బేరసారాలు సిగ్గుచేటు
- ఎన్ని ప్రలోభాలు పెట్టినా ప్రజలంతా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారు
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తూ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును సన్మానిస్తున్న మండల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు

కాటారం, నవంబర్ 5 : ఎన్నికల్లో ఓడిపోతామని ముందే పసిగట్టిన కాంగ్రెస్ నాయకులు అదే భయంతో ప్రజలను, ఇతర పార్టీల వారిని ప్రలోభాలకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం సాయంత్రం కాటారం మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. అలాగే కాటారం, చింతకాని గ్రామాలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారిని మధు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలంతా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే నష్టమే తప్ప ఏముండదని గ్రహించాలని ప్రజలను కోరారు. ఓటర్లు, ఇతర పార్టీల వారిని తమ పార్టీలో చేరాలంటూ ఒత్తిడి తేవడం చూస్తుంటే ఓటమి భయం పట్టుకున్నదని అర్థమవుతుందన్నారు. నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వం ఉన్న బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. కాంగ్రెస్‌తో ఒరిగేదేమీ లేదని ఆ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రజలు, ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు మద్దతు తెలుపడం శుభపరిణామమన్నారు. బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన వారిలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షుడు మేకల రమేశ్, ప్రధాన కార్యదర్శులు రాజబాపు, నరేందర్, గౌరవ అధ్యక్షులు సందీప్, ప్రసాద్, ప్రకాశ్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత జక్కు రాకేశ్, మండలాధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు జోడు శ్రీనివాస్, సంతోషం శ్రీనివాస్‌రెడ్డి, తైనేని సతీశ్, పంతకాని సదువలి, కుమ్మరి అశోక్, కొండగొర్ల వెంకటస్వామి, రాజేంద్రాచారి, బొడ్డు రాజబాపు, సంతోష్, శ్రీనివాస్, రమేశ్, చిరంజీవి, దుర్గారావు, చిట్యాల సమ్మయ్య, శ్రీలక్ష్మి చౌదరి, చీమల వంశీ, బన్సీలాల్ పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో బాధిత కుటుంబాలను పుట్ట మధు పరామర్శించారు.